విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 05, ఫిబ్రవరి 2024

రైతు రుణ మాఫీ హుళక్కేనా..?

- కరవు రైతును ఆదుకోవాలి - 8న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కరవు,తుఫాను బారిన పడిన రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున విమ ర్శించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో ఆ సంఘం ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహిం చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మల్లిఖా ర్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన పంట నష్టాలకు ఆర్థికంగా చితికిపోయిన అన్నదాతలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. అనంతపురం జిల్లాను శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని వెంటనే పంట నష్టపరి హారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత నెల సంక్రాంతి కే బాధిత రైతులకు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ శివరాత్రి పండుగ దగ్గర పడుతున్నా పరిహారం ఊసే లేదన్నారు.ప్రస్తుత కరువు పరిస్థితులో జిల్లా రైతాంగానికి పదివేల కోట్లతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందక రుణ భారానికి భయపడి అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. రుణభారంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతులకు ఊరట కలిగించే విధంగా నష్టాల బారిన పడిన ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలన్నారు. జిల్లాలో నెల కొన్న కరువు నేపద్యంలో ఆయా రైతుల పక్షాన గతంలో పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. కరవు రైతుల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించాలని లేనిపక్షంలో రైతుల మమేకంతో వైసీపీ ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చ రించారు. ఈ నెల 8న జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా చేపడుతున్నామని కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరయ్య హాజరుకానున్నారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులు, రైతు, ప్రజాసంఘాల నాయకులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి వన్నా రెడ్డి, ఉపాధ్యక్షుడు బండి రామక్రిష్ణ, గోపాల్, వెంకటరాముడు, కార్యదర్శులు నారాయణస్వామి, వెంకట్ నారాయణ, లలితమ్మ, సనప నీళ్ల పాల రామక్రిష్ణ పాల్గొన్నారు.

తారతమ్యాలు లేకుండా సామాజిక, ఆర్థిక విప్లవం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: పేద, ధనిక, కులాలు తేడా లేకుండా రాష్ట్రంలో సామాజిక విప్లవం, ఆర్థిక విప్లవం తెచ్చిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు.అనంతపురం రూరల్ మండలం పాపంపేట, ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన వైయస్సార్ ఆసరా వారోత్స వాలకు జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శాంతమ్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. జగన్ అయిన నాటి నుంచి నేటి వరకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి జగనన్న అండగా నిలిచాడన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం జగన్ అనేక సంక్షేమ పథకా లకు శ్రీకారం చుట్టారన్నారు. డ్వాక్రా రుణాలన్నీ రుణాలన్నీ మాఫీ చేసే బాధ్యతను టీడీపీ తీసుకుం టుందని చెప్పిన చంద్రబాబు వాటిని చెత్తబుట్టలో వడేశారన్నారు. సీఎంగా జగన్ డ్వాక్రా రుణాలన్నీ నాలుగు దఫాలుగా మీ బ్యాంకు ఖాతాల్లో వేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేశామన్నారు. 40ఎల్లా4 నుండి కూడా రూరల్ మండలం, ఆత్మకూరు మండలాలకు నీళ్ల తీసు కొచ్చేందుకు ఎవరూ ప్రయత్నం చేయలేదని.. శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో సీఎం జగన్ అనుమతులు తీసుకుని రూ.95 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఎన్నికలలోపు పిఎబిఆర్ రిజర్వాయర్ నుంచి తుంగభద్ర జలాలు ప్రతి ఇంటికీ ఇచ్చి ఈ ప్రాంత వాసులను ఓట్లు అడుగు తానన్నారు. ప్రభుత్వ భూములను దుర్మార్గంగా కబ్జా చేసిన టిడిపి వాళ్లపై యుద్ధం చేస్తున్నా నన్నారు. అనంతరం జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కొళాయి ఇచ్చేందుకు చేపట్టిన పైపులైను పనులను ఆత్మకూరులో ఎమ్మెల్యేతో పాటు జడ్పీ చైర్మన్, హిందూపూర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి బోయ శాంతమ్మతో కలిసి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీలు హేమలత, వరలక్ష్మి మజ్జిగ అంజలి జడ్పీటిసిలు జూటూరు చంద్ర, గోవిందరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్లు లక్ష్మీనరసింహులు, గోవిందరెడ్డి రాధమ్మ, నర్సిరెడ్డి యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందీ ప్రతిభా పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులు

ప్రతిభ కనబరచిన విద్యార్థులు

విశాలాంధ్ర-తాడిపత్రి: హిందీ ప్రతిభా పరీక్షలో సన్ సైన్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరచారని పాఠశాల అడ్వైజర్ రోషన్న చెప్పారు. సన్ సైన్ పాఠశాల విద్యార్థులు దశ మాందం విద్యా సేవా సదన్ ప్రొద్దుటూరు, కడవ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వ హించిన మన దేశ జాతీయ భాష హిందీలో అత్యుత్తమ ప్రతిభ కనపరచారు. అలాగే రాష్ట్ర స్థాయిలో బంగారు, కాంస్య, రజిత పతకాలు సాధించి ప్రభంజనం సృష్టించాం‌న్నారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు అభినందనలు చెప్పారు.

ఓట్ ఫర్ ఓపీఎస్ పోస్టర్లు ఆవిష్కరణ

ఓపీఎస్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఓట్ ఫర్ ఓపీఎస్ పోస్టర్లను ఆదివారం స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో విడుదల చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు బి.సంజీవ్ కుమార్, శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలు వారి ఎన్నికల మానిఫెస్టోలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చే విధంగా చేర్చాలని డిమాండ్ చేశారు. అందుకోసం తాము కూడా అన్ని రాజకీయ పార్టీలపై కూడా తీవ్రమైన ఒత్తిడి తెస్తామన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం.ఉమాపతి, వజ్రకరూరు మండల ప్రధాన కార్యదర్శి జయ రాములు, విడపనకల్లు ప్రధాన కార్యదర్శి రఘు, సంజప్ప,మైలార్ లింగ, నాగరాజు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేద్దామని రామగిరి మండల టిడిపి కన్వీనర్ దాసరి సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం పేరూరులో మండల నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్యులు, బూత్ కన్వీనర్లు, సాధికార సారథులు సమావేశమయ్యారు. గ్రామాల్లో 30 కుటుంబాల సాధికార సారథులు పార్టీకి పట్టుకొమ్మలని, మనకున్న సమయం వృధా చేయకుండా ప్రజలతో మమేకమ వ్వాలని, ప్రతి ఒక్కరూ పార్టీకి కంకణబద్ధులై కష్టపడాలని సూచించారు. మండల నాయకులు ఈ కార్యక్రమంలో రామగిరి మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మండల క్లస్టర్ శివకుమార్ తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, పేరూరు యూనిట్ ఇన్చార్జ్ కురుబ వెంకటేష్ , బోయ సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్బు, నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి చిత్తరంజన్, మాజీ కన్వీనర్ సుబ్బరాయుడు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బెస్త వెంకటేష్, ఎస్సీసెల్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి పోతన్న, నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం..

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

విశాలాంధ్ర-యాడికి: నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బూరుగుల గ్రామంలో ఆదివారం యాడికి పట్టణంలోని స్టార్ హాస్పిటల్ -స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్టార్ హాస్పిటల్ -స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్ మెంట్ నాగేంద్ర, శ్రీరంగ మాట్లాడుతూ వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 200 మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణ ప్రాంతమైన బూరుగులకు వచ్చి ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన స్టార్ హాస్పిటల్ -స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్,శ్యాం సుందర్ రెడ్డి, తులసీశ్వర్ రెడ్డి, వర్ష ఎంటర్ ప్రైజస్ చంద్రమౌళి,దాద్ భాష పాల్గొన్నారు.

కారు ఢీకొని మోటార్ సైక్లిస్టు మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని బుదగావి గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విడపనకల్లు గ్రామానికి చెందిన రామాంజనేయులు మృతి చెందారు. రామాంజనేయులు మరో వ్యక్తితో కలిసి మోటార్ బైక్‌పై విడపనకల్లు గ్రామానికి వెళ్తుండగా బళ్లారికి నుంచి వేగంగా వస్తున్న కారు ఢీ రామాంజనేయులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భయం పోవడానికే మోడల్ పరీక్షలు

- నేటి విద్యార్థులే రేపటి పౌరులు
- ఏఐఎస్ఎఫ్, ఎస్‌టియు, యుటిఎఫ్, నాయకులు వెల్లడి

కల్యాణదుర్గంలో మోడల్ పరీక్ష పేపర్లను విడుదల చేస్తున్న నాయకులు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: పదవ తరగతి విద్యను అభ్య సిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులలో భయం పోవడానికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఆదివారం పట్టణంలోని కరణం చిక్కప్ప పాఠశాలలో 600 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ ఎఫ్, యుటిఎఫ్, ఎస్‌టియు, నాయకులు హనుమంతు యాదవ్, కుల్లాయి స్వామి, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు, నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి గోపాల్, ఆనంద్, బద్దేనాయక్, వంశీ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న చాలామంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలపై భయంతో ఇబ్బంది పడుతుంటారని, పదవ తరగతి పరీక్షల కంటే ముందే ఉచిత మోడల్ పరీక్షలు నిర్వహిం చడం ద్వారా భయం వీడి ధైర్యంగా పరీక్షలు రాసేందుకు వీలు అవుతుంది అన్నారు. నేటి విద్యార్థిని విద్యార్థులే రేపటి పౌరులని వారు ఆకాంక్షించారు. 2024 సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో అనంతపురం జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా చదవాలని విద్యార్థినీ విద్యార్థులకు హితబోధ చేశారు. సమాజాన్ని మార్చే శక్తి సామర్థ్యం ఒక పుస్తకం, పెన్ను ద్వారానే సాధ్యమవుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న తప్పులను ప్రశ్నించే విధంగా అలవర్చుకోవాలన్నారు. గోల్డెన్ బెల్స్, కరణం చిక్కప్ప, నార్త్ పాఠశాల తదితర పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు.

మోడల్ పరీక్ష క్వశ్చన్ పేపరు విడుదల

మోడల్ పరీక్ష పేపర్లను విడుదల చేస్తున్న నాయకులు

విశాలాంధ్ర-కణేకల్లు: 10 తరగతి పరీక్షల్లో విద్యార్థులలో భయం వెళ్లగొట్టేందుకే ఏఐఎస్ఎఫ్ మోడల్ పరీక్షలు నిర్వహిస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, సిపిఐ మండల కార్యదర్శి గౌస్‌పీరలు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఏపి మోడల్‌స్కూల్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్ష క్యూస్షన్ పేపర్ను ఏఐఎస్ఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ పరీక్షలకు 10వ తరగతి మోడల్ పరీక్ష 500 మంది పరీక్షకు హాజరైయారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శశిశాంత్రాజ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయస్వమి, సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీర్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు వరప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి శర్మాస్ వలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీలు హాజరైయారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్ష ను రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులలో భయం వెళ్ళగొట్టేందుకు పబ్లిక్ పరీక్షల కంటే ముందు నిర్వహించడం జరుగుదన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులు చాలామందిలో భయం వెంటాడుతూ ఉంటుందని, ఆ భయాన్ని పోగొట్టి విద్యార్థులు పరీక్షలను ఫ్రీగా రాసే విధంగా ముందస్తుగా ఇలాంటి పదవ తరగతి మోడల్ పరీక్షలు పెట్టడం వలన విద్యార్థులలో భయం వెళ్లిపోతుందని తెలిపారు. ఈ సమాజాన్ని ఒక పెన్ను మార్చగలదు, ఈ సమాజాన్ని ఒక పుస్తకం మార్చగలదు, ఈ సమాజాన్ని ఒక టీచర్ మార్చగలదు అని గతంలో మేధావులు చాలా మంది చెప్పేవారన్నారు. ఈ సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకు మాత్రమే ఉందని తెలిపారు. కార్యక్రమంలో రాజేష్, వంశీ, మధు, ప్రతాప్, బాషా, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్త మృతి..

విశాలాంధ్ర-పామిడి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త దాసరి శ్రీనివాసుల(45) మృతి చెందిన సంఘటన మండలంలోని పామిడిలో చోటుచేసుకుంది. నారాయణస్వామి వీధికి చెందిన శ్రీనివాసులు కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం ఉదయం తుది శ్వాస వదిలారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వీరాభిమానిగా, వైస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన శ్రీనివాసులు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు. ఆయన భౌతికకాయాన్ని పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వైసీపీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, సర్పంచ్ నరసింహ, రామగిరి ఆదినారాయణ, చెన్నకేశవులు, సోషల్ మీడియా కో కన్వీనర్ పుల్లా సురేంద్ర పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో బీసీల కష్టాలు వర్ణణాతీతం..

- టీడీపీ అధికారంలోకి వస్తేనే బీసీలకు న్యాయం
- జయహో బీసీ సభల్లో మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఐదేళ్ళ వైసీపీ పాలనలో బీసీలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఆ పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి, అనంతపురం రూరల్ మండలాల్లో హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో జయహెూ బీసీ సభలను ఘనంగా నిర్వహించారు. పరిటాల సునీత మాట్లాడుతూ మొదటి నుంచి బీసీల పక్షపాతిగా పరిటాల రవి పేరు తెచ్చుకుని..వారికి ఏ కష్టం వచ్చినా ఆయన ముందు ఉండేవారన్నారు. టీడీపీ మొదటి నుంచి బీసీలకు అత్యధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. ఆ రోజు జగన్ చెప్పిన మాటలు విని కొంతమంది ఓట్లు వేసినందుకు చాలా బాధపడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుల వలన అనేకమంది బీసీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి ఎవరైనా ఎదురు తిరిగితే వారిపై అక్రమ కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని...అధికార పార్టీకి కొమ్ము కాసిన పోలీసులను, అధికారులను గుర్తుపెట్టుకుంటామన్నారు. పరిశ్రమలు తీసుకొస్తామని పేదలకు ఇల్లు నిర్మిస్తామని మోసం చేసిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అని.... ఇందులో నష్టపోయింది అత్యధికులు బీసీలేనని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు, బీసీలకు ఉపయోగపడే పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. బీసీల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. ఎన్నికలకు ఇక ఎన్నో రోజులు లేవని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. ఎన్నికలవరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆ తర్వాత ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు.

మౌనగిరి క్షేత్రాన్ని దర్శించుకున్న జర్మనీ దేశస్థులు ..

విశాలాంధ్ర- రాప్తాడు: మండలంలోని హంపాపురం హనుమద్ క్షేత్రంలో దక్షిణ భారతదేశంలో ఏకైక శిలగా వెలసిన 39 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని జర్మనీ దేశస్థులు క్రిష్టోఫ్, కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్మెంట్ బ్యాంకు కంట్రీ మేనేజర్ జోష్మ్ సందర్శించారు. హంపాపురంలో జరిగిన జర్మనీ ఇండో ప్రాజెక్టులో వాటర్ షెడ్ ప్రోగ్రాం సందర్శనలో భాగంగా దేవాలయాన్ని సందర్శించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సంగీత అగర్వాల్, రాజీవ్, డ్వామా ఏపిడి, వాటర్ రిసోర్సెస్ ఏపీడీ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ముఖ్యమంత్రి అయితేనే పథకాలు

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: పట్టణంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా మహిళా సదస్సు ఆదివారం బాలికల ఉన్నత పాఠశాలలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైసీపీ సమన్వయకర్త, ఇన్‌ఛార్జి మెట్టు గోవిందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రసంగాలు ఆసరా కార్యక్రమానికి వచ్చిన మహిళలు ఇద్దరి ప్రసంగాలతో సతమతమయ్యారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్ర బాబు నాయుడు మహిళలకు పసుపు కుంకుమ పూసి అన్యాయం చేశారన్నారు. అమ్మఒడి పథకం దుర్వినియోగం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. లోక్‌సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ చంద్రబాబు నాయుడు పరిపాలనలో వస్తే సంక్షేమ పథకాలన్నీ రద్దు అవుతాయని తెలిపారు అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు కావాలంటే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి రెండోసారిగా గెలిపించే బాధ్యత ప్రజలందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అంటే ప్రజల సొమ్ముతో నడిచే ప్రభుత్వమని అభివృద్ధిని ప్రజల సొమ్ముతోనే చేశారని అనే మాటను వక్రీకరిస్తూ కొందరు పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రిపై మాట్లాడడంపై తప్పు పట్టారు. రాయదుర్గం నియోజకవర్గంలో 90% ఇంటింటికి వెళ్లి ప్రజలను మాట్లాడించి, వారి సమస్యలను పరిష్కరించిన ఏకైక వ్యక్తి నేనే అన్నారు. ప్రజల్లో ప్రతి కష్టంలోనూ సుఖంలోనూ పాల్గొంటూ వారి అభిమానం పొందినన్నారు. తన సొంత నిధులతో వాల్మీకి కళ్యాణ మంటపానికి 5. లక్షలు, షాదీ మహల్ కు 5. లక్షలు, సీతారామ కళ్యాణ మంటపానికి 5 లక్షల రూపాయలు, పద్మశాలి కళ్యాణ మండపానికి 5. లక్షలు నిన్న మొన్న జరిగిన చౌడేశ్వరి దేవాలయానికి సొంత నిధులతో మూడు లక్షల రూపాయలు, అంతేకాకుండా 7.వేల మంది కి ఉచిత వివాహాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఒకటి, రెండు పెళ్లిళ్లకు మాత్రమే గాలి జనార్దన్ రెడ్డి సహాయం చేశారని, ఆపై సొంత నిధులు వెచ్చించి వివాహాలు చేశానన్నారు. కరోనా సమయంలో నా భార్యతో పాటు ప్రజలకు సేవలు అందించమన్నారు. నేను అభివృద్ధి చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, సచివాలయాలను, ప్రారంభించి ప్రజలలో అందుబాటు తేవాలన్నారు. ఇదే నా చివరి ప్రసంగమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోరాల్ల శిల్ప, వైసీపీ రైతు విభాగ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, జడ్పిటిసి మల్లికార్జున, వైస్ చైర్మన్ వలి భాషా, ఎంపీపీ విద్యావతి,ఏరియా కోఆర్డినేటర్ గంగాధర్, మెప్మా సిఓ నారాయణ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆసరా పథకం కింద చెక్కులు పంపిణీ చేశారు.

గురుకులం, నవోదయ ఉచిత శిక్షణకు 40 మంది విద్యార్థులు ఎంపిక..

పరీక్ష రాస్తున్న విద్యార్థులు..

విశాలాంధ్ర- ఉరవకొండ: నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురుకులం, నవోదయ ప్రవేశాలకు సంబంధించి ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అర్హత పరీక్షను ఆదివారం ఉరవకొండలో వివిధ పాఠశాలల్లో నిర్వహించడం జరిగిందని ఇందులో 60 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ కలిగిన 40 మంది విద్యార్థులను ఉచిత శిక్షణ ఇవ్వడానికి ఎంపిక చేశామని నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తల్లిదండ్రులకు నియమ, నిబంధనలు తెలియచేయడం జరిగిందని ఆయన తెలిపారు. సోమవారం నుండి ప్రతి రోజూ ఉదయం ఒక గంట పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస ,సాయంత్రం 5గం.నుండి 7గం.వరకు విద్యను అందించడం జరుగుతుందని ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు. శ్రద్ధగా వస్తూ చక్కగా చదువుకునే ప్రతి విద్యార్థికి నెలకు 100 రూపాయలు ఉపకార వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణలో విద్యతోపాటు పిల్లలకు వినయ, విధేయతలు, మన సంస్కృతి, సంప్రదాయం, దేశభక్తి, కర్మయోగ, క్షేత్ర పర్యటనలు,ప్రకృతి సేవలో భాగంగా మొక్కలు నాటుట,ఆటలు ,సాంస్కృతిక కార్యక్రమాలు, కంప్యూటర్ విద్య, గుడ్ హ్యాండ్ రైటింగ్, బొమ్మల గీయుట, యోగా, ధ్యానము మొదలైన వాటిపై ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు.

పిఎం విశ్వకర్మ పథకంపైన అవగాహన సదస్సు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఫిబ్రవరి 06 మంగళవారం ఉదయం 10 గంటలకు డీ.పి.ఆర్.సి.సమావేశ మందిరంలో ,జిల్లా పరిషత్ కాంపౌండ్, అనంతపురం నందు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పైన భారత ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలోని, ఎంఎస్ఎంఈ - డెవలప్మెంట్ , ఫెసిలిటేషన్ ఆఫీస్, విశాఖపట్నం మరియు జిల్లా పరిశ్రమల శాఖ (డిఐసి), డిఆర్డిఏ , డిపిఓ అనంతపురం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగనుంది. స్వయం ఉపాధి ప్రాతిపాదికన రంగంలో పైన పేర్కొన్న కుటుంబ ఆధారిత వ్యాపారాలలో నిమగ్నమైన చేతులు మరియు పనిముట్లతో చేసే చేతి వృత్తిదారుల కొరకు అవగాహన సదస్సు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం రిజిస్ట్రేషన్ చేయబడుతుంది కావున సంబంధిత కులవృత్తిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా వచ్చే లబ్ధిని పొందగలరు. డీవీఎస్ఆర్ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టరు ఫోన్ నెంబర్ 9492689462కు సంప్రదించగలరు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 05, ఫిబ్రవరి 2024

రెవెన్యూ శాఖలో బదిలీలు

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గమైన ధర్మవరంలో రెవెన్యూ శాఖలో బదిలీలు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గతంలో ఉన్న ఆర్డీఓ తిప్పే నాయక్ కడప జిల్లాకు బదిలీ కాగా, వారి స్థానంలో పులివెందుల నుండి రమేష్ రెడ్డిని ధర్మవరం ఆర్డీవో గా బదిలీ చేశారు. కానీ రమేష్ రెడ్డి మూడు నెలలు విధులు నిర్వర్తిస్తుండగానే ఎన్నికల అధికారులు సీసీఎల్ఏ విజయవాడలో రిపోర్ట్ చేసుకోవాలని ఉత్తర్వులు అందాయి. తదుపరి గుంటూరు జిల్లా పిడి డ్రామాగా విధులు నిర్వహిస్తున్న వెంకట శివారెడ్డిని ధర్మవరం ఆర్డీవోగా రెండ్రోజుల క్రితం ఉత్తర్వులను జారీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో గతంలో ఉన్న యుగేశ్వరీ దేవిని కొన్ని ఆరోపణలతో కలెక్టర్ సస్పెండ్ చేయగా, వారి స్థానంలో ఇంచార్జ్ తహసిల్దారుగా ఈశ్వరయ్య కొనసాగుతున్నారు.

చిత్తూరు జిల్లా ఒంటిమిట్ట నుండి రమేష్ బాబు ను ధర్మవరం తాసిల్దారుగా నియమిస్తున్నట్లు ఎన్నికల అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం మీద ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం,బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో రెవెన్యూ శాఖలోని అధికారులను రాబోయే ఎన్నికల దృష్ట్యా బదిలీలుగా చేయడం జరిగింది. నియోజకవర్గంలో రెవెన్యూ శాఖలో బదిలీ అయిన అధికారు లందరూ కూడా ఈనెల 5వ తేదీ సాయంత్రం లోపు రిపోర్టు చేసుకోవాలని ఎన్నికల అధికారులు తెలిపారు.మొత్తం మీద ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా రాబోయే శాసనసభ ఎన్నిక లను సజావుగా, పారదర్శకంగా జరిపేందుకు చర్యలు తీసుకొన్నది..

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ పరీక్ష

• విద్యార్థులలో భయం పోగొట్టేందుకు మోడల్ పరీక్ష
• కదిరిలో 500 మంది హాజరు

విశాలాంధ్ర-కదిరి: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి మోడల్ టెస్టుకు 500 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. ఏఐఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేషం మహేంద్ర అధ్యక్షతన నిర్వహిం చగా ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు వల్లం రాజేంద్రప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి, తెలుగు పండిట్ ధనశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లజోడు పవన్ హాజయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్షను రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థినీ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో భయాందోళనకు గురికాకుండా మానసిక స్థైర్యాన్ని నింపడానికి నిర్వహించామన్నారు. సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకు మాత్రమే ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు అవినీతిని ప్రశ్నించడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. 2024లో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు శశి కుమార్, దుద్దిరెడ్డి, కిరణ్, మహేష్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాస్ పరీక్ష

విశాలాంధ్ర-ధర్మవరం: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాస్ పరీక్షలు విజయవంతం కావడం జరిగిందని, పదవ తరగతి నమూనా పరీక్ష స్థానిక వాసవి బాలికల జూనియర్ కళాశాలలో జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి రామాలయం తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షతగా నామాల నాగార్జున వహించాగా, ముఖ్య అతిథులుగా ధర్మవరం పట్టణ 1 టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, విజయలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ మదన్ మోహన్, వాసవి బాలికల జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఈశ్వరయ్య, ఏఐఎల్యు జిల్లా ఉపాధ్యక్షుడు ఇడప బత్తిని ప్రసాద్ హాజరై ప్రజా వికాస్ పరీక్షల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం జిల్లా అధ్య క్షులు జయచంద్ర రెడ్డి, డాక్టర్ మదన్మోహన్, వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోవడానికి ఎస్ఎఫ్ఐ చేస్తున్న కార్యక్రమానికి అభినందిస్తున్నాం అని, విద్యార్థులు అందరూ సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలన్నారు. పరీక్షల సమయంలో చదువుతోపాటు ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త తీసుకోవాలన్నారు.

సంక్షేమ సామ్రాట్ జగన్‌ను ఆశీర్వదించండి

- మంత్రి ఉషశ్రీ చరణ్ ..

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం రాష్ట్ర శిశు సంక్షేమ మహిళా శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆత్మీయ పలకరింపులో భాగంగా మేకలపల్లి,బ్రహ్మ సముద్రం, రూకలపల్లి, ముద్దువు కుంట, మండ్లి, జూలు కుంట, తదితర గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసారు,ఈ సందర్భంగ మేకలపల్లి లో మంత్రికి ఘన స్వాగతం పలికారు సర్పంచ్ పరంధామా, మండ్లి సర్పంచ్ కెపి.కిష్టప్ప గడపగడపకు వెళ్ళి జగనన్న సంక్షేమ పథకాలు వస్తున్నాయ,ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించింది వైసీపీ మాత్రమే అన్నారు. సంక్షేమ సామ్రాట్‌గా జగన్ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు, మంత్రి ఉషశ్రీ చరణ్, అనంతరం సర్పంచు కిష్టప్ప ఏర్పాటు చేసిన విందు భోజనాన్ని ఆరగించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు నిర్వరామంగా కొనసాగుతాయని అందరూ గుర్తు ఉంచుకోవాలన్నారు.

టీడీపీ చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం

నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: టీడీపీ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 27, 30, 34 వార్డులకు చెందిన 100 కుటుంబాలు టీడీపీ పార్టీలో చేరాయి. పరిటాల శ్రీరామ్ పార్టీ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీకి గత ఐదేళ్లుగా అవిశ్రాంతంగా కష్టపడి పనిచేశామని అయినా ఉపయోగం లేదని, నేడు టిడిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలు పోరాటాలకు ఆ పార్టీలో చేరడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించగల సత్తా ఉన్న నాయ కుడు చంద్రబాబు నాయుడు ఒక్కరే అని తెలిపారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ నియమ నిబంధనలకు లోబడి పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగురు హుస్సేన్, అంబటి సనత్, బోయ రవిచంద్ర, మారుతి స్వామి, తెలుగు మహిళ నాయకురాలు ముత్తుకూరు బీబీ, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియాపై దౌర్జన్యం సరికాదు

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి సవితమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ: వైసీపీ మంత్రి ఉషశ్రీ చరణ్ మీడియా ప్రతినిధులపై దౌర్జన్యం చేయించడం, సెల్ ఫోన్లు లాక్కోవడం వంటి దుర్మార్గ పనులు మానుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ శనివారం సోమందేపల్లి మండలం చాలకురు గ్రామంలో మీడియాపై గన్మెన్లను ఉసి గొలిపిన సంఘటన దారుణమని. మీడియాకు పబ్లిక్ ప్రదేశాలలో సమస్యలపై చిత్రీకరించే హక్కు ఉందని, అలాంటి మీడియాపై ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం సరికాదన్నారు. వైసీపీ నేతల వ్యవహారశైలిపై టీడీపీ తరపున ఖండిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ పత్రిక, ఛానల్ అయినా ప్రజాప్రతినిధుల సమావేశాల్లో పాల్గొనే స్వేచ్ఛ వారికి ఉంటుందన్నారు. విలేకరులు వారి వృత్తి ధర్మంగా ప్రశ్నలు వేయడం సాధారణంగా జరిగే ప్రక్రియని అన్నారు. దీన్ని కూడా సహించలేకపోతే ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమైన చర్యని అన్నారు. ఘటనపై ఎస్పీ స్పందించి గన్‌మెన్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం

ధర్మవరం వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-ధర్మవరం: నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమవుతుందని వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాద వారోత్సవాల్లో సందర్భంగా ప్రతిరోజు ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రమాద రహితంగా ఉండే వాటిని వివరించడం జరుగుతుందని తెలిపారు. వాహన డ్రైవర్ల అజాగ్రత్త వల్ల నేడు రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. నియమ నిబంధనలను పాటిస్తే ప్రమాదాలు జరగవని తెలిపారు. విద్యార్థులు వాహనాల మీద మోజుతో అతివేగంగా నడపడం, హెల్మెట్ లేకుండా సెల్‌ఫోన్తో మాట్లా డుతూ వాహనాలను నడపడం, వల్లనే ప్రమాదాలకు గురవుతున్నట్లు వారు తెలిపారు. నిర్లక్ష్యంగా నడపడం ఎదురుగా వస్తున్న వాహ నాలను గుర్తించగా ఓవర్టేక్ చేయడం వల్ల ప్రమాదాలను కొని తెచ్చుకోవడమే కాకుండా, ప్రాణాలు సైతం కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడడం బాధాకరమని తెలిపారు. అతివేగం ప్రమాదకరం అన్నారు.ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్‌లో ఉంచరాదని, అలా ఉంచినప్పుడు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగడమే కాకుండా ప్రమా దాలు జరిగే అవకాశాలు నిండుగా ఉన్నాయని తెలిపారు. వ్యాపార సముదాయాల వద్ద ఎటువంటి పరిస్థితుల్లో వాహనాలను పార్కింగ్ చేయరాదని, వ్యాపారులు తమ సముదాయాల్లో వాహనాలు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిదేనని తెలిపారు. లేకుంటే వారిపై కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

వైసీపీ పార్టీతోనే పేదరికం సమసిపోతుంది

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: వైసీపీ పార్టీతోనే పేదరికం రూపుమాసిపోతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మారుతీ నగర్ లో ఏర్పాటు చేసిన పార్టీలో చేరిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో పట్టణంలోని 30, 33, 34, 35, 40 వార్డులలో టీడీపీ నుంచి 200 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడంతో ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. 30 వార్డ్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, భర్త కేశవరెడ్డి, 34 వార్డు ఇన్చార్జి బాలంగోపాల్, 30 వార్డ్ కౌన్సిలర్ బోయ రమాదేవి, 35 వార్డ్ కౌన్సిలర్ చింత మారుతి, 45 వార్డు ఇన్చార్జ్ మట్టెద్దుల కేశవరెడ్డి నేతృత్వంలో 200 కుటుంబాలు పార్టీలో చేరడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి తో సహా కుట్ర దారులంతా ఒక్కటై, నీచ రాజకీయాలు చేస్తారు, తస్మాత్ జాగ్రత్త, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన నవరత్నాలతో ప్రజాసంక్షేమ పథకాలతో నేడు రాష్ట్ర ప్రజలు ఎంతో అభివృద్ధి బాటలో ఉన్నారని తెలిపారు. నవరత్నాల పథకాలతో నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద ప్రజలకు ఈ నాలుగు సంవత్సరాలలో మూడు లక్షల కోట్ల దాకా నగదును ఖాతాలో జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కింది అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో 3 వేల కోట్లకు పైగా నవరత్నాల పథకాల ద్వారా నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. నేతన్న నేస్తం పథకం ద్వారా ఏడాదికి 24 వేల రూపాయలు ఒక్కో చేనేత కుటుంబానికి సాయం అందించిన నాయకుడు ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 5 ఏళ్లలో ప్రతి ఏడూ సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పట్టణములో ప్రతి 30 వేల జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటర్ మాత శిశు రక్షణకు మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రిని నిర్మించడం జరిగిందన్నారు. త్రాగునీటి ఎద్దడి లేకుండా కేతిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి త్రాగునీటి పథకం ద్వారా పట్టణ ప్రజలకు నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నా ఎమ్మెల్యే హయాంలో రెండు పర్యాయాల కాలంలో పట్టణంలో 26వేల ఇళ్లను పేదలకు అందించి గృహ నిర్మాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలు పేదలకు పెత్తందారులకు జరుగుతున్న యుద్ధము అని పేదల తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒంటరిగా పోటీ చేస్తుంటే ప్రతిపక్షాలు అనైతిక పొత్తులతో ఒక్కటై కుట్రలు చేస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ వైసీపీకి మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నీలూరి ప్రకాష్, కౌన్సిలర్లు, నాయకులు బడన్నపల్లి కేశవరెడ్డి, చాంద్ భాషా, చంద్రమూరి నారాయణరెడ్డి, కాచర్ల అంజి, బాల్రెడ్డి, పెనుజురు నాగరాజు, చింతా మారుతి, దేవరకొండ రమేష్ ,మట్టిద్దుల కేశవరెడ్డి, గజ్జల శివ, గోరకాటి పురుషోత్తం రెడ్డి, తోపుదుర్తి వెంకటరాముడు, కడప రంగస్వామి, తీర్థాల వెంకటరమణ, బాల లక్ష్మీదేవి, కంబగిరి, కత్తి పెద్దన్న, చెలిమి పెద్దన్న, చింత ఎల్లయ్య, సుభాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

మధురాతి మధురం.. ఆ తీపి జ్ఞాపకాలు

- బీఎస్ఆర్ పాఠశాల 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం : మధురాతి మధురం ఆ తీపి జ్ఞాపకాలు అని 1998-99 బ్యాచుకు చెందిన బీఎస్సార్ పాఠశాల పూర్వ విద్యార్థులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సంజయ్‌నగర్‌లో గల బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత ఒక్కటైన పూర్వ విద్యార్థుల కలయికల ఆనంద సంతోషాలు వెలకట్టలేనివిగా వారు తెలుసుకున్నారు. ఈ కలయిక అపురూప ఘట్టము అని విద్యార్థులు తమ సంతోష శుభాకాంక్షలు కూడా తెలియజేస్తున్నారు. ఒకరినొకరు చూసుకుని మురిసిపోయిన పాత స్నేహితుల యొక్క ఆనందం హద్దులు దాటిపోయాయి. కల్మషం లేని ఆ జ్ఞాపకాలను నాడు పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను నాడు నేరుగా చూస్తూ అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని తమ తీపి జ్ఞాపకాలను తెలుపుకున్నారు. ఈ కలయికలో వారి కళ్ళల్లో నీరు తిరుగుతూ ఓవైపు ఆనందం మరోవైపు ఉద్వేగం మాటల్లో వర్ణించలేని కార్యక్రమముగా కొనసాగింది. ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యోగ భరితమైన ఘట్టము కనిపించడంతో సంతోషానికి ఆనంద భాష్పాలు వెల్లివిరిసాయి.

ఈ పూర్వ విద్యార్థుల్లో కొంతమంది వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. కొంతమంది ఉపాధ్యాయులు, రాజకీయలు, మీడియా ప్రతినిధులుగా బ్యాంకు ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా ,చేనేత వృత్తులు ఇలా అనేక రంగాల్లో స్థిరపడి వారి పాత జ్ఞాపకాలను వారితో పంచుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత ఒక పథకం ప్రకారం అందరికీ సమాచారాన్ని అందిస్తూ నేడు ఇటువంటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వారు గర్విసు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులైన శ్రీనివాస్‌రెడ్డి, రాంప్రసాద్, యజ్ఞన్నను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులను అందు కున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి పూర్వ విద్యార్థుల సభ నిర్వహించడం, ఇలాంటి క్షణాలు రావడం మా జీవితంలో మరువలేనిదని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మీరు చదువుకున్న పాఠశాలను మరువరాదని, తల్లిదండ్రులకు తమదైన శైలిలో సేవలు అందించాలని, చదువుకున్న పాఠశాలకు కొంతవరకు విరాళాలు ఇచ్చి పాఠశాల అభివృద్ధికి పాటు పడాలని వారు తెలిపారు. ప్రతి శిష్యులకు గురువు తో పాటు తల్లిదండ్రుల యొక్క ఆశీస్సులు జీవితాంతం ఉంటాయని మంచి మార్గంలో నడిచినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. చివరిగా అందరూ ఒకింత కన్నీటితో మళ్ళీ కలుద్దాం అంటూ తిరుగు ప్రయాణం అయ్యారు. కార్యక్రమంలో దాదాపు 70 మందికు పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అమరవీరుని సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-లేపాక్షి : భద్రతా దళంలో విశేష సేవలు అందించి మావోయిస్టులు ఉగ్రవాదులు జరిపిన మందు పాత్ర దాడిలో అమరులైన వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని కోడిపల్లి స్నేహితులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కోడిపల్లెలోని చంద్రశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద ఆయన విగ్రహానికి ఘన నివాళులర్పించిన అనంతరం పదవ తరగతిలో ఒకటిగా చదువుకున్న 99 మంది స్నేహితులు తమ స్నేహితుని సేవలను కొనియాడారు. చోళ సముద్రం పాఠశాలలో 1998లో చంద్రశేఖర్ రెడ్డితో కలిసి చదువుకున్న స్నేహితులు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఆయన 14వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

జగన్ మోహన్‌రెడ్డికి వచ్చే అపజయం తప్పదు

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం

విశాలాంధ్ర-ధర్మవరం: వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అపజయం తప్పదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదుని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు మీడియాపై తిట్టడానికే వారు సభలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి స్థాయి మరిచి మాట్లాడడం తగదని వారు హితవు పలికారు. ఇక కేవలం రెండు నెలల్లో జగన్ రెడ్డి పలాయనం సిద్దగించడానికి సిద్ధంగా ఉండాలంటూ తెలిపారు. తదుపరి ముఖ్యమంత్రి పైన మంత్రుల పైన వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏలూరు జిల్లా దొందులూరు సభలో టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలకు వారు ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి గత నాలుగు సంవత్సరాలుగా ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలిపారు. ఐదు లక్షల దాకా డీఎస్సీ పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉంటే కేవలం 6,100 నోరు పోస్టులు మాత్రమే నోటిఫికేషన్ వద లడం ఏమిటని వారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ప్రతి ఏడాది మెగా డీఎస్సీ వదులుతామని జాబ్ క్యాలెండర్లు విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేయడం కాదా? అని మండిపడ్డారు. ముఖ్యమంత్రితో పాటు విజయ సాయిరెడ్డి, సజ్జన రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డిలు రాష్ట్రం లో దుష్టశక్తుల్లాగా తయారై రాష్ట్రాన్ని నాశనం చేయడం జరిగిందని మండిపడ్డారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రతిపక్షాలు చూస్తూ ఊరుకోమని, బెదిరేది లేదని వారు సవాల్ విసిరారు. మీ పార్టీ నాయకులే నీ సొంత చెల్లెలు షర్మిలపై వ్యక్తిగత దూషణలకు దిగుతుంటే ఏమీ మాట్లాడలేని దౌర్భాగ్య స్థితిలో నేడు ముఖ్యమంత్రి ఉన్నారని తెలిపారు.

పేదలకు ఉచిత వైద్యం అందించడంలోనే సంతృప్తి

- యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు..

విశాలాంధ్ర-ధర్మవరం: పేదలకు వైద్య సేవలు అందించడంలోనే ఎంతో సంతృప్తి ఉందని యువర్ ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర, ఉపాధ్యక్షులు సుకు మార్, కార్యదర్శి జయరామ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నేడు యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి శిబిరాలు, నేత్ర స్వీకరణ లాంటి కార్యక్రమాలను ప్రజల నుండి విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కంటి వైద్య శిబిరం దాతలుగా గూండా నాగరాజు- సిద్ధి రాజేష్ సిల్క్స్-ధర్మవరం వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం యువర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి -కడప వారిచే నిర్వహించామన్నారు. ఈ శిబిరం నందు కంటి శుక్లములు గల వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ/ ఈ హెచ్ ఎస్.. నిబంధనల ప్రకారం ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించా మన్నారు. తెలిపారు. క్యాంపు చైర్మన్గా నేత్రాలయ ఐ క్లినిక్- ఎన్టీఆర్ సర్కిల్-డి.శ్రీకాంత్ రెడ్డి వ్యవహరించారని తెలిపారు. 105 మంది రోగులు రాగా 71 మంది ఆపరేషనుకు ఎంపికయ్యారని తెలిపారు. మా యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేయండి, రెండు జీవితాలలో వెలుగు నింపండి, అదేవిధంగా నేత్రదానం కోసం కూడా మా సంస్థను సంప్రదించాలన్నారు. కార్యక్ర మంలో సహకారదర్శి నాగర్జున, కోశాధికారి బండి నాగేంద్ర పిఆర్ఓ రాధాకృష్ణ, సభ్యులు డాక్టర్ బి వి సుబ్బారావు, క్యాంపు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, రమేష్ బాబు, పోలా ప్రభాకర్, వైకె శ్రీనివాసులు, బండ్లపల్లి రంగనాథం, చాంద్ భాషా, నాగరాజు ఆచారి (డి ఓ ఏ), సత్రశాల మల్లికార్జున, సుకుమార్, రాధాకృష్ణ, కోఆర్డినేటర్ లక్ష్మణ్ చలపతి, వై కే. శ్రీనివాసులు, ఓవి ప్రసాద్, రంగన్న కుమారస్వామి, రామచంద్ర గుప్తా, ఏఐకే రావు, ఆది ఆది శేషు ఊకా సతీష్ మామిళ్ళపల్లి ప్రసాద్, జయంతి వినోద్, నామాల శ్రీనివాసులు, వాసుదేవుడు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి..

- 4వ తేదీన క్యాన్సర్ డే ..

- స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్



విశాలాంధ్ర-ధర్మవరం: క్యాన్సర్ వ్యాధిపై వాటి లక్షణాలపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి, ఆ కలంకాన్ని తగ్గించాలని స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారము నాడు క్యాన్సర్ డే సందర్భంగా వారు ప్రజలకు పలు విషయాలను వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 4వ తేదీన క్యాన్సర్ డే జరుపుకుంటున్నామని, క్యాన్సర్లు బాధల అన్యాయాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో నాటి వైద్యరంగం ముందుకు వెళుతున్న గని తెలిపారు. ముందు దశలోనే క్యాన్సర్ని గుర్తించి సకాలంలో వైద్య చికిత్సలను పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సోషల్ మీడియా ప్రింట్ అండ్ వారు ప్రచారాల్లో ప్రజల్లో అధికంగా తీసుకొని వెళ్లాలని తెలిపారు. నేడు దేశంలో వందల్లో కేసులు నమోదవుతున్నాయని, క్యాన్సర్ అనేది వ్యక్తులు, కుటుంబాలు, సంఘాలపై విపరీతమైన శారీరక భావోద్వేగ ఆర్థిక ఒత్తిడిని కలిగించే నిరంతర భారంగా మారిందన్నారు. నేడు రోగ నిర్ధారణ చేయబడిన వారి సంఖ్య అధికార లెక్కల ప్రకారం 50 శాతం కు ఉందని తెలిపారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించి వాటికి ముగింపు పలకాలని తెలిపారు. క్యాన్సర్ను ఎంత త్వరగా గుర్తించగలిగితే అంత త్వరగా న్యాయం చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మానవ శరీరంలోని అన్ని కణాలు ఆఖరుకు రక్తంతో సహా అన్ని అవయవాలకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. మానవ శరీరం లక్షల కోట్ల కణాలతో నిర్మితమైనదని తెలిపారు. క్యాన్సర్ చికిత్సలలో శాస్త్ర చికిత్స విధానములు క్యూ రేటివ్ సర్జరీ ద్వారా క్యాన్సర్ గడ్డలను పూర్తిగా నిర్మూలించవచ్చునని తెలిపారు. పురుషుల్లోప్రా స్టేట్ క్యాన్సర్ను 60 ఏళ్లు దాటిన వారిలో క్యాన్సర్ సాధారణంగా కనపడుతుందన్నారు. నోటి క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. కావున ప్రజలు క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 05, ఫిబ్రవరి 2024

వైసీపీ హయాంలోనే అవినీతిరహిత పాలన

- మరోసారి జగన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం.. రెడ్డిచెరువుపల్లి పంచాయతీలో చరణ్ రెడ్డి ఆత్మీయ పలకరింపు

ఆత్మీయ పలకరింపులో చరణ్‌రెడ్డి, నాయకులు, గ్రామస్తులు

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి రహిత పరిపాలన చారిత్రక ఘట్టమని, వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తించి మరొక్కసారి జగనన్నకు అవకాశం ఇవ్వాలని మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి పేర్కొన్నారు.గోరంట్ల మండల పరిధిలో రెడ్డి చెరువు పల్లి పంచాయితీలో గల రెడ్డి చెరువుపల్లి, వడ్డిపల్లి, తమ్మినాయనపల్లి, కాలేకుంటపల్లి, గుత్తి వారిపల్లి గ్రామాలలో ఆదివారం రాష్ట్ర స్త్రీ శిశు శాఖ మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి మండల వైసీపీ నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అభివృద్ధి సంక్షేమం గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు మౌలిక వసతులను గుర్తించి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆశీర్వదించాలని గ్రామ గ్రామాన వాడవాడల గడపగడపకు కరపత్రాలను పంపిణీ చేస్తూ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఘట్టం వినోద్ కుమార్, ఎంపీటీసీ లక్ష్మీనారాయణరెడ్డి, వైసిపి నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, రాఘవేంద్రరెడ్డి,అశ్వర్థ రెడ్డి,నంజిరెడ్డి, నారాయణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,ప్రతాపరెడ్డి, రంగారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, లక్ష్మిపతి రెడ్డి, వీర నారాయణ. తదితర వైసీపీ నాయకులతో కలిసి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామంలోనూ వైసిపి నాయకులు అఖండ ఘన స్వాగతం పలుకుతూ, బాణాసంచా పేల్చుతూ మహి ళలు మంగళ హారతులతో సాదరంగా స్వాగతం పలికారు. గ్రామాలలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆత్మీయతతో పలకరించారు. ఈ కార్యక్రమంలో చరణ్ రెడ్డి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్తూ ప్రజలకు వైసీపీ ప్రభుత్వం నుండి అందు తున్న పథకాలను వివరించి, వారి సమస్యలను తెలుసుకుంటూ రాష్ట్రాభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా చరణ్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చారిత్రక ఘట్టమని, వైఎస్ఆర్సిపి పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తించి మరొక్కసారి జగనన్న కు అవకాశం ఇవ్వాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి కుల కులమత పార్టీలకతీతంగా అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని, అలాంటి మనసున్న మహానేత మనకు లభించడం అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, ఎంపీపీ ప్రమీల మూర్తి ,జడ్పిటిసి పాలే జయరాం నాయక్, మండల అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘురామి రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంపల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ సర్పంచ్ వెంకట శివారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫకృదీన్ సాబ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్,మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్ , జెడ్పి కోఆప్షన్ డాక్టర్ బాషా ,పద్మనాభ రెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి,రాఘవేంద్ర రెడ్డి,లక్ష్మీ రెడ్డి ,శంకర్ నాయక్, శ్రీనివాస రెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు,సర్పంచులు, ఎంపీటీసీ లు,వార్డు మెంబర్ లు వైసీపీ అగ్ర నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదింపుదాం

ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కార్మికుల రక్తాన్ని ధారపోసి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవ రణ చేసి కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో కార్మిక విభాగం నగర సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ లేబర్ కోడ్సును వంటనే రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి కార్మికుల సంక్షేమం పై చిత్తశుద్ధి లేదని ఏకరువు పెట్టారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ సవరణలు చేయడం కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీ యాజమాన్యాలకు అనుకూల మైన 4 లేబర్ కోడ్సును తీసుకువచ్చి కార్మికుల పొట్టలు కొడుతున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. దేశంలో సగటు కుటుంబం బతకాలంటే కనీసం 26 కావాలని లెక్కలు చెబుతుంటే ఇంతవరకూ అమలుచేయడంలేదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం 24 వేలుగా నిర్ణయం చేసి ఏ రాష్ట్రంలోనూ అములుచేయడంలేదని అసహనం వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఆటో, హమాలీ, వీధి విక్రయదారుల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా గాలికి వదిలేశారని మండిపడ్డారు. రైతు-కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 16 న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మెతోపాటు గ్రామీణ బంద్ నిర్వహించనున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, జిల్లా కార్యదర్శి రాజు,నగర కార్యనిర్వహక అధ్యక్షుడు శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిరంజీవి,మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీని వాసులు, నాయకులు అక్బర్,నారాయణ, వేణు, శివ, నాగేంద్ర బాబు, నూరు, కృష్ణానాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.

సబ్ జైలు ఖైదీలతో మమేకమైన న్యాయ సేవదికార సంస్థ

విశాలాంధ్ర-పెనుకొండ: అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ దీన ఆదివారం సబ్ జైల్ ను సందర్శించడం జరిగింది, సబ్ జైల్ నందు ఎవరైనా బాల నేరస్తులు ఉన్నారా మరియు ఖైదీల బాగోగులు మరియు వారి అవసరాలు ఏమైనా ఉన్నాయా అనే తనిఖీ చేయడం జరిగినది ఈ సమావేశమందు సబ్ జైల్ సూపర్ డెంట్ అజ్గర్ హుస్సేన్ మోహన్ నాయక్ ప్యానెల్ అడ్వకేట్ ,నరసప్ప ప్యారా లీగల్ వాలంటీర్, అనంతపురం జిల్లా న్యాయ సేవా సదన్ సిబ్బంది మరియు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులపై దాడి చేసిన మంత్రి ఉష శ్రీ చరణ్‌ని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

మాట్లాడుతున్న నాయకులు జైభీమ్‌రావ్ భారత్ పార్టీ నేతలు

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గ కేంద్రంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా కో కన్వీనర్, నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఊటుకూరు నాగరాజు ఆదివారం రహదారులు భవనాలు వసతి గృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ సోమందేపల్లి మండలం చాలుకూరు గ్రామంలో వైసీపీ చేపట్టిన ఆత్మీయ పలకరింపు సందర్భంలో వైసీపీ ఇరువర్గాల మధ్య జరుగుతున్న. సంఘటనను చిత్రిస్తున్న మీడియా మిత్రులపైన దాడి చేయడం హేమమైన చర్య అని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుంది, అని అనుకుంటున్నారేమో భారత రాజ్యాంగం నడుస్తుందని. మంత్రి ఉష శ్రీ చరణ్ కి ఊటుకూరు నాగరాజు తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో ఏ గ్రామానికి వెళ్లిన నన్ను ప్రశ్నించడానికి భయపడాలి అని నియోజకవర్గంలో ప్రజలను భయపెట్టాలని చూస్తే నియోజకవర్గ ప్రజలు తిరగబడతారని గుర్తుంచుకోవాల్సిందిగా. జై భీమ్ రావ్ భారత్ పార్టీ మరోసారి తెలియజేస్తూ. ఈ సభ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినటువంటి ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే 2024లో వైసీపీ అంధకారంలోకి వెళ్ళక తప్పదంటూ హెచ్చరిస్తూ, మీడియా మిత్రుల పైన దాడి చేసినటువంటి. శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్‌ని మంత్రి పదవి నుంచి బర్త్ అప్ చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ మరియు ఎం ఎస్ ఎఫ్ మరియు దళిత నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రాబోయే కాలంలో అనేక పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు హిందూపురం రవికుమార్, దళిత నాయకుడు గోపాలకృష్ణ,జై భీమ్ రావ్ భారత్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు పి మూర్తి,శ్రీ సత్య సాయి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గణేష్, పెనుకొండ నియోజకవర్గం కో కన్వీనర్ నరసింహమూర్తి, కదిరప్ప పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చుతున్న సవితమ్మ

- ట్యాంకర్లతో కాలనీలకు నీటి సరఫరా

ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న కాలనీవాసులు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని ఎగువ గడ్డ రెడ్డి వారి వీధి పాత పోస్ట్ ఆఫీస్ ఏరియాలో వేసవికాలం రాక మునుపే మంచి నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ఆదివారం కూడా రెండో రోజు టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ ట్యాంకర్లు ఏర్పాటు చేసి మంచినీటి దాహార్తిని తీర్చుతున్నారు అధికార పార్టీ నాయకులు ప్రజల యొక్క సమస్యలను తీర్చే పనిలో లేరని వారి సొంత పనుల మీద ఆదాయం మీద దృష్టి పెట్టి ప్రజలను గాలికి వదిలేసారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పట్టణంలో శాశ్వతంగా మంచినీటి సమస్యను తీరుస్తామని ప్రజల దాహార్తిని తీర్చడానికి తెదేపా ముందుంటుందని తెలిపారు వైసీపీ నాయకులకు పరిపాలనపై చిత్తశుద్ధి లేదని, ప్రజా అవసరాలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం విఫలమవుతోందని విమర్శించారు.

గంపల రమణారెడ్డికి నాయీ బ్రాహ్మణుల ఘన సన్మానం

కత్రావులపల్లి గంపల రమణారెడ్డికి సన్మానం చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల నాయి బ్రాహ్మణులకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం నాయి బ్రాహ్మణుల సంఘ కమిటీ హాల్ నిర్మాణం కొరకు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కత్రావులపల్లి గంపల రమణారెడ్డి జీనవాండ్ల పల్లి వద్ద గల సొంత భూమిలో 5 సెంట్ల స్థలం ఉచితంగా ఇవ్వడంతో నాయి బ్రాహ్మణులు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కారం చేశారు, గంపల రమణారెడ్డి గతంలో నాయి బ్రాహ్మణుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఐదు సెంట్ల స్థలం ఇస్తానని మాట ఇచ్చి సదరు స్థలాన్ని కేటాయించడంతో వారు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్య క్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు,కులస్తులు పాల్గొన్నారు.

రేపు చేపల చెరువు, చింతతోపు వేల పాట..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మోరబాగల్ చేపల చెరువు చింత చెట్లు వేలం పాటను మంగళవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమేష్ తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు కొంకల్లు గ్రామపంచాయతీ పరిధిలోని మేకలగట్ట చింత తోపు వేల నిర్వహిస్తున్నట్లు ధరావంతు డిపాజిట్ చేపల చెరువు రూ.25 వేలు చింత చెట్టుకు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనని తెలిపారు. గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు లేనివారు వేలం పాటకు అర్హులని తెలిపారు. ఈ క్రమంలో సర్పంచ్‌లు తిప్పస్వామి, కవిత ఓబన్న, ఈవోఆర్డీ నాగరాజు నాయక్ పాల్గొంటారని తెలిపారు.

బాబుతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ...

విశాలాంధ్ర పామిడి : గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 4 వ వార్డులో ఆదివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం టీడీపీ నాయకులు నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు మహిళలకు రక్షణ కరువైందని ప్రజలకు మంచి భవిష్యత్తు కావాలంటే అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నా వైసీపీ ప్రభుత్వనికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, టిడిపి, జనసేన ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని రిజిస్ట్రేషన్ చేసి సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొమ్మ మోహన కృష్ణ, మాధవ, రంగారెడ్డి, మస్తాన్, రాము, సర్వేస్ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర, గోరంట్ల : మండలంలోని మలసముద్రం గ్రామానికి చెందిన అశ్వర్థమ్మ (50) అను వివాహిత మహిళ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది, కుటుంబ కలహాలతో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు కనుగొని వెంటనే గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి ప్రైవేట్ వాహనంలో తరలించినట్లు తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ బాజీ జాన్ సాహిద్

విశాలాంధ్ర-అగళి : స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆదివారం పెనుకొండ డిఎస్పి భాజీ జాన్ సాహిద్ ఆకస్మికంగా తనిఖీచేశారు. పెనుకొండ డీఎస్పీ పదవీ బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా అయన పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి రికార్డులను కేసుల వివరాలను ఎస్ఐ వీరేష్ ని అడిగి తెలుసుకున్నారు. డి.ఎస్.పి పి. బాడిగెర లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ ను కూడా తనిఖీ చేసి ఎన్నికల దృష్ట్యా కర్ణాటక అక్రమ మద్యం ఎన్నికలు ప్రలోబాలకు సంబందించిన వాటిపై నిఘా ఉంచాలన్నారు చెక్ పోస్ట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికలవేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించాలని ఎస్ఐ వీరేష్ ను ఆదేశించారు.

ఏపీటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడికి ఘన సన్మానం

వీఎం చౌడప్పను సన్మానిస్తున్న ఏపీటీఎఫ్ జిల్లా, జోనల్ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం యూనియన్‌కు 5 సంవత్సరాలు పాటు జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన వి.యం.చౌడప్పను ఆదివారం ఉరవకొండ పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏపీటీఎఫ్ జిల్లా, జోనల్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా పూర్వపు ప్రధాన కార్యదర్శి హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్ మాట్లాడుతూ చౌడప్ప ఏపీ టీఎఫ్ జిల్లా శాఖ నిర్మాణానికి, విద్యారంగ సమస్యలపై మరియు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం విశేష సేవలను అందించడం జరిగిందని పేర్కొన్నారు. పదవి విరమణ తర్వాత కూడా పెన్షనర్ల అసోసియేషన్లో క్రియాశీలకంగా కూడా సేవలను అందిస్తున్నారని తెలిపారు. ఏపీటీఎఫ్ జిల్లా నిర్మాణంలో విశేష సేవలు అందించిన పూర్వపు నాయకత్వం సేవలు అందించిన వారి సేవలను గుర్తిస్తూ సన్మానాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఏపీటీఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు చౌడప్ప మాట్లాడుతూ ఏపీటీఎఫ్ సంఘ నిర్మాణానికై, సంఘాన్ని బలోపేతం చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ నాయకులు అందరూ కూడా అంకిత భావంతో పని చేయాలని సలహాలు సూచనలను ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ఉరవకొండ మండలాధ్యక్షుడు పాండురంగ, విడపనకల్లు మండల శాఖ ప్రధాన కార్యదర్శి తలారి నర్సింలు, ఏపీటీఎఫ్ జోనల్ నాయకులు దాదా ఖలంధర్, చింతా మనోహర్, సీనియర్ నాయకులు ఓకే ప్రభు, వేణుగోపాల్, మనోహర్, ఆదినారా యణ, అశోక్ కుమార్, సింగాడి భాస్కర్,టి నాగరాజు, బి.భాస్కర్, భూమా రామాంజనేయులు, టి.రామాంజనేయులు, సర్మస్వలి పాల్గొన్నారు.

8న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 8న గురువారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీయు. పద్మ అధ్యక్షతన జరగనున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో విజయమ్మ ఆదివారం ప్రకటనలో తెలిపారు. పౌర సరఫరా, రెవెన్యూ, పింఛన్లు, గృహనిర్మాణం, ప్రాథమిక విద్య, కుటుంబ సంక్షేమం, ప్రాథమిక ఆరోగ్యం, తాగునీటి సరఫరా, వ్యవసాయం, ఉపాధి హామి, స్త్రీ, శిశు సంక్షేమం, పశుపోషణ, విద్యుత్, రవాణా, అటవీ, వాటర్షెడ్డు, సాంఘిక సంక్షేమం, వెలుకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధి పనులపై సమీక్ష ఉంటుందన్నారు. కావున మండల స్థాయి ప్రధాన అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో